రూటు మార్చి.. రేటు పెంచి..

ఇరానీ గల్లీ నుంచి పాతబస్తీకి గంజాయి

అబిడ్స్, న్యూస్‌టుడే : గంజాయి..! రూటు మారింది. ధూల్‌పేట గల్లీలు బోసిపోతుండగా పాతబస్తీ చార్మినార్ కేంద్రంగా శివారు ప్రాంతాలకు ఎగబాకింది. పొరుగునున్న బీదర్‌లోని 'ఇరానీ గల్లీ' తాజాగా తెరపైకి వచ్చింది. అసలు గంజాయి ఎక్కడ లభిస్తోంది..? ఎవరెవరు దీన్ని వినియోగిస్తున్నారు..? అనే అంశాలపై 'న్యూస్‌టుడే' పరిశోధనాత్మక కథనం..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపే చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ఆపరేషన్ ధూల్‌పేట పేరుతో 2024 జులైలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇక్కడి గంజాయి వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టించడంతో పాటు సుమారు 200 మందిని కటకటాల వెనక్కి నెట్టేసింది. ఇందులో మహిళలు కూడా ఉండగా, కొందరిపై పీడీ యాక్టు పెట్టింది. ఇవన్నీ నాణానికి ఒకవైపు.. మరిప్పుడు గంజాయి కొత్తపుంతలు తొక్కుతోంది. గతంలో ఉన్న దారులన్నీ మూసుకుపోగా కొత్తదారులు వెతుక్కుంటూ వచ్చిన వ్యాపారులు, వ్యసనపరులకు 'ఇరానీ గల్లీ' మరో మార్గాన్ని చూపెట్టింది. దారిలో ఎక్కడా తనిఖీ చేసే వ్యవస్థలు లేకపోవడంతో

> బీదర్‌లోని 'ఇరానీ గల్లీ' అంటే గంజాయికి కేరాఫ్ అడ్రస్. అక్కడి ఒక తెగకు చెందిన ప్రజలు పాతబస్తీలోని అదే తెగకు చెందిన కొందరితో ములాఖత్ అవ్వడంతో ఈ దందా రెక్కలు విప్పుకొందని సమాచారం.

బీదర్‌లోని ఇరానీ గల్లీ నుంచి చిన్న మొత్తంలో ప్రైవేటు, ఆర్టీసీ బస్సులు, రైలు మార్గాల్లో హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఇక్కడి ఏజెంట్లకు అప్పగించి వెళ్తున్నారు. జిల్లా కేంద్రాల్లోనూ గంజాయి విక్రయాలు సాగుతున్నట్లు సమాచారం. బీదర్ నుంచి సుమారు 50మందికిపైగా గంజాయిని ఇక్కడికి తీసుకొచ్చి విక్రయాలు సాగిస్తున్నట్లు పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులకు సమాచారం లభించింది. రూ.10 వేలకు కిలో చొప్పున కొనుగోలు చేసి ఇక్కడ రూ.నలభై వేల నుంచి యాభై వేలకు విక్రయిస్తున్నారు. బీదర్ తర్వాత స్థానం భువనేశ్వర్‌ది. అక్కడి నుంచి కూడా బస్సు, రైళ్లలో తీసుకొస్తున్నట్లు తెలిసింది.

శివార్లకు విస్తరించి..

చార్మినార్ కేంద్రంగా జరుగుతున్న గంజాయి దందా నగరం శివారు ప్రాంతాలకు విస్తరించింది. ముఖ్యంగా ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలతో పాటు ఐటీ కంపెనీలున్న ప్రదేశాల్లోనూ విక్రయాలు జరుగుతున్నాయి. విద్యార్థులు, ఐటీ నిపుణులు మత్తుకు దాసోహం అవుతున్నట్లు గతంలో పట్టుబడిన సంఘటనలను బట్టి తెలుస్తోంది. ధూల్‌పేటకు చెందిన కొందరు పాత గంజాయి వ్యాపారులు సైతం శివారు ప్రాంతాలకు మకాం మార్చి ఈ దందాలో పాలు పంచుకుంటున్నట్లు తెలిసింది. ఆపరేషన్ ధూల్‌పేట తరహాలో కొత్తగా వ్యాప్తి చెందిన ప్రాంతాల్లోనూ ప్రత్యేక నిఘా పెట్టి దాడులు చేపడితే గంజాయిని అరికట్టడం సాధ్యమని పలువురు పేర్కొంటున్నారు.

ఏపీ నుంచి కూడా..

ఏపీ నుంచి విద్యార్థులు నగరంలోని అమీర్‌పేట, బాలానగర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో గంజాయిని ద్విచక్ర వాహనాలపై కొంత మొత్తంలో తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. కేజీ తెచ్చినా వారికి లభించే లాభం రూ.30 వేల నుంచి రూ. 40 వేలకు తక్కువ కాకుండా ఉంటోంది. దీంతో విద్యార్థులు బైక్‌లపై తెచ్చి ఇక్కడ సరఫరా చేస్తున్నట్లు సమాచారం.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి: పొన్నం

ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న పొన్నం ప్రభాకర్, అనిల్‌కుమార్ యాదవ్, రాజాసింగ్

బేగంబజార్, న్యూస్‌టుడే: ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రూ.4 కోట్లు వెచ్చించి నిర్మాణం పూర్తి చేసిన చుడీబజార్‌లోని డా. రామమనోహర్ లోహియా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. రాజకీయాలు శాశ్వతం కాదని, నాయకులు చేపట్టిన అభివృద్ధి పనులే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. మాజీ మంత్రి దివంగత నాయిని నర్సింహారెడ్డి ఈ భవనానికి శంకుస్థాపన చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేసిందని గుర్తు చేశారు. వేసవి కాలంలో శుభ కార్యాలు చేసుకునేందుకు ఇబ్బందులు ఉండటం సహజమని, ఈ ఫంక్షన్ హాలుకు ఏసీలు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. మహిళల ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నామని,మహిళలంతా మెప్మాలో సభ్యత్వం తీసుకోవాలని మంత్రి సూచించారు. 99రోజుల్లో బేగంబజార్ చేపల మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజాసింగ్ లోథ్ మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, వెంకటేశ్, సుమాన్ కుమార్ మాదిగ, యు.ప్రేమ్‌కుమార్, పృథ్వీరాజ్, అనిల్‌కుమార్, నాగ్‌రాజ్, వివేక్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడి నియామకం

మొయినాబాద్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఉపసర్పంచుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మొయినాబాద్ మండలం చిన్నమంగళారం పంచాయతీ ఉపసర్పంచి అవిశెపేట ఆంజనేయులుగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు.

చికెన్ ధరలు		
ఫాంరేటు 130-00	డ్రెస్డ్	228-00
రిటైల్ 157-00	స్కిన్‌లెస్	259-00

మిధానికి సీమిలాక్ ఎయిర్‌వర్తినెస్ సర్టిఫికేషన్

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: మిశ్ర ధాతు నిగమ్‌లిమిటెడ్ (మిధాని) స్వదేశీ ఏరో ఇంజిన్ పదార్థాల అర్హతలో మరో కీలక మైలురాయిని సాధించింది. ఆధునిక ఏరో ఇంజిన్‌లకు అవసరమైన సూపర్ అల్లాయ్‌లు, టైటానియం అల్లాయ్‌లు, ప్రత్యేక ఉక్కుపదార్థాల స్వదేశీ అభివృద్ధి ఎయిర్ వర్తినెస్ (ఉడాన్ యోగ్యత) సర్టిఫికేషన్‌లో ఒక ముఖ్యమైన విజయాన్ని సాధించింది. ఈ పదార్థాల్లో ఫోర్జ్‌డ్ బార్లు, హాట్-రోల్డ్ బార్లు, రోల్డ్ రింగులు ఉన్నాయి. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ మిలిటరీ ఎయిర్‌వర్తినెస్ అండ్ సర్టిఫికేషన్ (సీమిలాక్) ముఖ్య కార్యనిర్వాహకుడు ఎ.పి.వి.ఎస్.ప్రసాద్, మిధాని ఛైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్.వి.ఎస్.నారాయణమూర్తికి ఎయిర్‌వర్తినెస్ సర్టిఫికెట్‌ను అందజేశారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our AMEERPET Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000
TT D	30	50,000	15,00,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr. K. SRINIVASA RAO, Manager** for further details.
Mobile Nos. **9618771330, 8008550389** Landline: **040-23442180/ 81/ 82**

ఈ పాపం ఎవరిది..?

బస్‌షెల్టర్ లేక దివ్యాంగుల అవస్థలు

న్యూస్‌టుడే, కంటోన్మెంట్

నిత్యం ముఖంపై చిరునవ్వు.. అభం-శుభం తెలియని అమాయకులు.. ఎప్పుడు ఆరోగ్యం క్షీణిస్తుందో తెలియదు.. అలాంటి ఆటిజం చిన్నారులను వారి తల్లిదండ్రులు న్యూబోయిన్‌పల్లి మనోవికాస్‌నగర్‌లోని జాతీయ మానసిక దివ్యాంగుల సాధికారత సంస్థ(నిపిడ్)లో శిక్షణ పొందడానికి తీసుకొస్తుంటారు. గతంలో కంటోన్మెంట్ బోర్డు నిపిడ్ ఎదుట ఏర్పాటు చేసిన బస్టాపు షెల్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కొద్దిరోజుల క్రితం తొలగించారు. నోరులేని దివ్యాంగులను తీసుకుని వచ్చే తల్లిదండ్రులు బస్సుల కోసం నిపిడ్ ఇన్‌గేట్, ఫుట్‌పాత్‌పైన, అక్కడికి సమీపంలో ఉన్న చెట్లనీడలో వేచి చూడాల్సి వస్తోంది. ఈ హృదయ విదారక పరిస్థితులు అటుగా రాకపోకలు సాగించే వాహనదారులను కంటతడి పెట్టిస్తున్నాయి.

బస్ షెల్టర్ చెంత చెత్త వేయడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతూ మండుటెండలో నిరీక్షిస్తున్న ఆటిజం విద్యార్థులు, తల్లిదండ్రులు

గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి. సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం ఓఎస్డీగా విధులు నిర్వర్తిస్తున్న అజిత్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు సీఈవోగా కొనసాగిన రోజుల్లో దివ్యాంగుల సంక్షేమార్థం నిపిడ్ ఎదురుగా ఖాళీ స్థలంలో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయించారు. గుర్తు తెలియని వ్యక్తులు 10 రోజుల క్రితం దాన్ని తొలగించారు.

వివిధ జిల్లాల నుంచి రాక

న్యూబోయిన్‌పల్లి మనోవికాస్‌నగర్‌లోని నిపిడ్‌లో డే స్కాలర్ ప్రత్యేక పాఠశాల ఉంది. బడితో పాటు సంస్థలోని వివిధ విభాగాల్లో సేవలు పొందేందుకు నగరంతో పాటు వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు చెందినదివ్యాంగులను ఇక్కడికి తీసుకొస్తుంటారు. ఈ మార్గం మీదుగా రాకపోకలు సాగించే 26ఎం, 26ఎన్ నంబరు ఆర్టీసీ బస్సుల్లో నిపిడ్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. వాస్తవానికి ఈ మార్గంలో బస్సులు తక్కువ.

ముక్కు మూసుకోవాల్సిందే...

బస్ షెల్టర్‌ను తొలగించడంతో నిలువ నీడలేక బాధపడుతున్న దివ్యాంగులు.. వారి తల్లిదండ్రులను మరో సమస్య పట్టిపీడిస్తోంది. నిపిడ్ అవుట్ గేట్ ఎదురుగా అంజయ్యనగర్, హస్మత్‌పేట్‌కు వెళ్లే కచ్చా రహదారికి ఇరువైపులా చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోయింది. తీవ్ర దుర్గంధం వ్యాప్తిచెందుతోంది. బస్సుల కోసం వేచి చూసే దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. ఈ విషయాన్ని బోయిన్‌పల్లి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశుతోష్‌చౌహాన్ దృష్టికి తీసుకెళ్లగా.. బస్‌షెల్టర్‌ను కంటోన్మెంట్ బోర్డు తొలగించలేదని, ఈ విషయమై ఆరా తీసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఫులె జయంతి ఉత్సవ కమిటీ వైస్ ఛైర్మన్‌గా విక్రంగౌడ్

అంబర్‌పేట: ఈ నెల 11న నిర్వహించనున్న ఫులె జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రంగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎఫ్ఏసీ) బాలమాయాదేవి నియామక ఉత్తర్వులను జారీ చేశారు.

LEGAL NOTICE

IN THE GAUHATI HIGH COURT AT GUWAHATI
(THE HIGH COURT OF ASSAM, NAGALAND, MIZORAM AND ARUNACHAL PRADESH)
(CIVIL APPELLATE JURISDICTION)
I.A (Civil) No. 1150 of 2025
In WA/3364 of 2025 (Filing Number)

Power Grid Corporation of India Ltd. ...Petitioner
-Versus-
Logistic Transport of India Pvt. Ltd & 3 Ors. .... Respondents

To-

THE GENERAL MANAGER (POWER), M/S IVRCL LIMITED, Regd. Office-M-22/3RT, Vijaynagar Colony, Hyderabad-500057, Telangana, Head Office- "MIHIR, H.No. 8-2-350/S/A/24/1B, Road No. 2, Banjara Hills, Hyderabad-500034, Telangana

....Respondent No. - 3

Whereas the above-named petitioner has preferred an application for condonation of delay in filing a Writ Appeal against the Judgement and Order dated 06.01.2025 passed by the Hon'ble Single Judge, in W.P. (C) No. 419 of 2019. And the said application for condonation of delay being I.A (Civil) No. 1150 of 2025, has been fixed for appearance on 22.04.2026. You are hereby asked to appear in Court, either personally or through Advocates on 22.04.2026 at 10.30 a.m. to act on your behalf and to show cause, if any. If no appearance is made on your behalf on the said date the matter shall be heard on the aforesaid date or thereafter as the business of the court permit.

Given under my hand and seal of the Court on this the 19th day of March 2026 at Guwahati.

By Order
19/03.
Deputy Registrar
Guwahati High Court

దేశ నిర్మాణంలో సర్వేయింగ్ కీలకం

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌డీసీఎల్ ఎండీ నరసింహారెడ్డి, విజయలక్ష్మి తదితరులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: దేశ నిర్మాణం, పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల కల్పన, పర్యావరణ నిర్వహణలో సర్వేయింగ్ ఎంతో కీలకమైందని మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్ ఈవీ.నరసింహారెడ్డి అన్నారు. జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా.. జేఎన్‌టీయూ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమాటిక్స్ హైదరాబాద్ ఛాప్టర్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించి ప్రసంగించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులతో జియోస్పేషియల్ రంగంలో ఉద్యోగావకాశాలు గణనీయంగా పెరిగాయన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రాజెక్టుల్లో భాగస్వాములయ్యేందుకు జియోస్పేషియల్ కన్సల్టెంట్స్ ఫోరం ఏర్పాటు దిశగా ఆలోచన చేయాలని సూచించారు. మూసీనది పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యత, అమలు విధానంపై అవగాహన కల్పించారు. ఈ ప్రాజెక్టులో ఆధునిక సర్వేయింగ్, జియోస్పేషియల్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోస్పేషియల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సర్వే ఆఫ్ ఇండియా నిపుణులు ఆధునిక సర్వేయింగ్, కార్స్ టెక్నాలజీ, డ్రోన్ మ్యాపింగ్, యూఏవీ ఆధారిత సర్వే పద్ధతులపై ఉపన్యసించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రఘురాం, ఎన్ఆర్ఎస్‌సీ శాస్త్రవేత్త డాక్టర్ ఐ.సి.దాస్, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ సమన్వయకర్త డాక్టర్ టి.విజయలక్ష్మి, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకళానికేతన్ నెమలికంటి తారకరామారావు కన్నుమూత

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: నాటక రంగంలో రచయితగా, దర్శక ప్రయోక్తగా, కార్యనిర్వాహణాధ్యక్షుడిగా, నాటక పోటీల న్యాయనిర్ణేతగా విశేష సేవలు అందించిన 'శ్రీకళానికేతన్' నెమలికంటి తారకరామారావు(86) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశారు. భౌతికకాయాన్ని మోతీనగర్‌లోని కబీర్‌నగర్‌లో ఆయన స్వగృహానికి తరలించారు. నెమలికంటి తారకరామారావు ఎన్నో అద్భుతమైన నాటకాలు రాశారు. అందులో యజ్ఞసేని ఆత్మకథ ప్రజాదరణ పొందింది. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో పనిచేసి 1995లో సహాయ సంచాలకుడి హోదాలో ఉద్యోగ విరమణ పొందారు. నాటక వికాసానికి ఎనలేని కృషిచేశారు. నెమలికంటి ఏర్పాటు చేసిన శ్రీకళానికేతన్ సంస్థ ద్వారా మంచి నాటకాలను తీర్చిదిద్ది ఆ సంస్థ ద్వారా ప్రదర్శించి ప్రత్యేక గుర్తింపు పొందారు.

అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ సభ్యుడిగా ఆచార్య కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరంను అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) సభ్యుడిగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రైవేట్, అన్-ఎయిడెడ్ వృత్తి విద్యా సంస్థల్లో ప్రవేశాల రుసుముల ఖరారును పర్యవేక్షించేందుకు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆదేశాలతో ఉన్నత విద్యాశాఖ ఈకమిటీని ఏర్పాటు చేసింది.

మహిళల భద్రతకు 'షీ నేత్ర బృందాలు'

ఈనాడు, హైదరాబాద్: షాపింగ్ మాల్స్‌లోని ట్రయల్ రూమ్‌లు, ఆసుపత్రులు, హోటళ్లు, హాస్టళ్లలో రహస్య కెమెరాలు అమర్చి మహిళల గోప్యతకు భంగం కలిగించినట్టు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని నగర సీపీ సజ్జనర్ హెచ్చరించారు. తమ ప్రాంగణాల్లో స్పై కెమెరాల్లేవని నిర్ధారించుకోవాల్సిన పూర్తి బాధ్యత ఆయా యాజమాన్యాలదేనన్నారు. బషీర్‌బాగ్ సీసీఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం 7 జోన్లలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'షీనేత్ర టీమ్స్'కు లెన్స్ ఫైండర్(స్పైకెమెరా డిటెక్టర్లు)లను సీపీ అందజేశారు. అనంతరం అదనపు సీపీ ఎం.శ్రీనివాసులు, మహిళా భద్రతా విభాగం డీసీపీ డాక్టర్ లావణ్యానాయక్ జాదవ్, ఏసీపీ ప్రసన్నతో కలిసి సజ్జనర్ మాట్లాడారు. అత్యాధునిక కెమెరా డిటెక్టర్లతో గుట్టుగాఉంచిన స్పై, సెల్‌ఫోన్ కెమెరాల గుట్టు బయటపడుతుందన్నారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్. భారతదేశం అంతటా.

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.	ఫోన్	: 040-23755686/23745686
	ఇ-మెయిల్	: hyd.arm@ktkbank.com
	వెబ్‌సైట్	: www.karnatakabank.com
	CIN	: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాతకు మార్ట్‌గేజీ చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **22.01.2026**న నిర్మాణాత్మకముగా స్వాధీనము చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై **29.04.2026** తేదీన విక్రయించబడును. ఋణగ్రహీతలు/హామీదారులు/ సహపూచీదారులు: **(1) మెస్సర్స్ విజయ్ ఇన్ఫోటెక్ వెంచర్స్, ప్రతినిధిగా దాని భాగస్వాములు,** చిరునామా: 104, సూర్యా టవర్స్, ఎస్‌పి రోడ్డు, సికింద్రాబాద్-500003, తెలంగాణ, **(2) శ్రీమతి చారుల్ గుప్త, భర్త శ్రీ సుశీల్ కుమార్ గుప్త, (3) కుమారి యోత్స్నా గుప్త, తండ్రి శ్రీ సుశీల్ కుమార్ గుప్త, (4) శ్రీ భగత్రం విజయ్ కుమార్ గుప్త, తండ్రి భగత్రం గుప్త మరియు (5) శ్రీ సుశీల్ కుమార్ గుప్త, తండ్రి శ్రీ విజయ్ కుమార్ గుప్త,** వ.నెం. 2, 3, 4 & 5 ల చిరునామా: ప్లాట్ నెం. 1232, రోడ్ నెం. 60, జూబ్లీహిల్స్, షేక్‌పేట, హైదరాబాద్-500033, తెలంగాణ నుంచి **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, సికింద్రాబాద్ బ్రాంచ్, ఫోన్: 9666502304 (బిఎం), 9666645338 (ఎబిఎం)** లకు బకాయిపడిన మొత్తం **రూ. 2,09,19,38,152.39 (రూపాయలు రెండు వందల తొమ్మిది కోట్ల పంతొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల నూట యాభై రెండు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే)** వివరములు ఈ క్రింది తెలుపబడిన విధముగా

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
TL ఖాతా నెం. 7217001600369801	2,05,20,70,523.39	11.03.2026
TL ఖాతా నెం. 7217001600387001	3,98,67,629.00	11.03.2026
మొత్తం	2,09,19,38,152.39	

మరియు ఖర్చులు మొ॥గు॥ వాటితో సహా మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరణ

మెస్సర్స్ విజయ్ ఇన్ఫోటెక్ వెంచర్స్ ప్రతినిధిగా దాని భాగస్వాములు కు చెందిన ఆస్తి. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, జిహెచ్ఎంఎస్ ఏరియా, శేరిలింగంపల్లి మం॥, కొండాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 5, 15, 17/ఎ, 17/ఎఎ లలో 9946 చ॥గు॥లు (9946 చదరపు గజాల నుండి 1028.4 చదరపు గజాల రోడ్డు ప్రభావిత ప్రాంతాన్ని తీసివేసిన తర్వాత నికర విస్తీర్ణం 8917.6 చదరపు గజాలు) భూమి విస్తీర్ణముతో బహుళ అంతస్తులతో నిర్మించబడిన వాణిజ్య ఆస్తి, అందులో ఉన్న అన్ని అభివృద్ధులు మరియు సౌకర్యాలతో సహా యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారు & కొండాపూర్‌లోని సర్వే నెం. 15లోని భాగము, **దక్షిణం:** 80' వెడల్పు మెయిన్ రోడ్డు (హైటెక్ సిటీ రోడ్డు), **తూర్పు:** 30' అడుగుల వెడల్పు రోడ్డు మరియు **పడమర:** కొండాపూర్‌లోని పొరుగువారి సర్వే నెం. 17. **లొకేషన్: అక్షాంశము: 17°27'29.6"N మరియు రేఖాంశము: 78°22'05.2"E.**

రిజర్వు ధర: రూ. 3,65,00,00,000.00 (రూపాయలు మూడు వందల అరవై ఐదు కోట్లు మాత్రమే) (టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 36,50,00,000.00 (రూపాయలు ముప్పై ఆరు కోట్ల యాభై లక్షలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). **(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది).**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ లింక్ అనగా **www.karnatakabank.com**లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము **29.04.2026 న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 28.04.2026న లేదా అంతకుముందు)** ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన నెంలు. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 09.04.2026 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ — కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL — LIC HOUSING FINANCE LTD — With you, for your dream home
201, 2వ అంతస్తు, క్రిషి శాఫైర్ బిల్డింగ్, ఇమేజ్ హాస్పిటల్ సమీపాన, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, మాదాపూర్, హైదరాబాద్- 500081.

అనుబంధం -IV A (రూల్ 8(6)లోని నిబంధనలను చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) యొక్క నిబంధనతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, సదరు నోటీసుల్లో తెలిపిన బకాయి సొమ్మును చెల్లించవల్సిందని కోరుతూ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/తనఖా రుణగ్రస్తులకు డిమాండు నోటీసును జారీచేశారు. కానీ, సదరు రుణగ్రహీతలు/తనఖా రుణగ్రస్తులు సదరు బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తులను భౌతిక స్వాధీనత చేపట్టారు.

క్ర. సం.	రుణం నం./ రుణగ్రహీత/ సహ రుణగ్రహీత పేరు	ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ వైశాల్యం/ భూమి UDS	రిజర్వు ధర	ధరావతు (రిజర్వు ధర యొక్క 10%)	బ్యాంకు వివరాలు (ధరావతును జమ చేయదలిచినవి)
1	రుణఖాతా నెం: **710100007506** శ్రీ V. కుమారస్వామి, F.No. 202, 2వ అంతస్తు, సాయిదీప్ అపార్ట్‌మెంట్స్ CPL మెయిన్ లేన్, అంబర్‌పేట్, హైదరాబాద్ - 500016	**స్థిరాస్తి వివరము** రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద గల సర్వే నెం. 140 లేదా ప్లాట్ నెం.లు 74 మరియు 69 పై నిర్మించబడిన H.No: 2-22-142/7 మరియు 2-22-160/A అవిభాజ్య భూమి భాగం విస్తీర్ణం 35 చ॥ గజాలు (566 చ॥ గజాలలో నుండి)తో పాటు 100.00 చ॥అ॥ కారు పార్కింగ్ మరియు కామన్ ఏరియాలు కలుపుకొని 1000చ॥అ॥ బిల్టప్ ఏరియాతో స్వప్న శ్రీ హెవెన్‌లో పూర్తిగా నిర్మించబడిన ఫ్లాట్ నెం. 301 (3వ అంతస్తు) యావత్తు మరియు దీని సరిహద్దులు: భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.లు 68 మరియు 73 పై ఇల్లు. దక్షిణం: ప్లాట్ నెం.లు 70 మరియు 75పై ఇల్లు, తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 302	రూ. 27,00,000	రూ. 2,70,000/-	ఖాతా నెం: **LHFLHY/710100007506** లబ్ధిదారు పేరు: **LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కలెక్షన్ AC హైదరాబాద్** బ్రాంచిపేరు: **లక్డీకాపూల్, హైదరాబాద్** బ్యాంక్ పేరు: **HDFC బ్యాంక్ లిమిటెడ్** IFSC కోడ్: **HDFC0000021**

ఇ-వేలం వెబ్‌సైట్:	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ తేది, సమయం:	13.04.2026, 18.04.2026 & 24.04.2026 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం. మధ్య
ఆస్తి డాక్యుమెంట్ల తనిఖీ తేది, సమయం:	20.04.2026, 22.04.2026, & 25.04.2026 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. మధ్య
టెండరు/ సీల్డు బిడ్ దాఖలుకు చివరి తేది:	27.04.2026 సా.5.00 గం. లోపు (ఆన్‌లైన్ విధానంలో మాత్రమే)
ఇ-వేలం తేది:	29.04.2026 మ.12.00 గం. నుండి మ.1.00 గం. వరకు.

పైన తెలిపిన అసెట్స్/ ఆస్తుల ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన ఈ బహిరంగ ప్రకటనకు (SARFAESI చట్టం 2002 యొక్క నియమ నిబంధనలు మరియు అందలి రూల్స్ క్రింద) కొనసాగింపుగా సదరు ఆస్తులను "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే ప్రాతిపదికన" కొనుగోలు చేసేందుకు సీల్డు కవర్లలో లేదా ఆన్‌లైన్ పద్ధతిలో LICHFL వారు ఆఫర్లను కోరుతున్నారు.

1. ఇ-వేలం "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే మరియు తిరిగి ఆశ్రయించుటకు తావులేని ప్రాతిపదికన" ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్" ద్వారా ఇ-వేలం నిర్వహించబడును.
2. ఔత్సాహిక బిడ్డర్లు తమ పేర్లను పోర్టల్: https://bankeauctions.com వద్ద నమోదు చేసుకోవలెను మరియు తమ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డును ఉచితంగా పొందవచ్చును. ఔత్సాహిక బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టర్- 44, గురుగ్రామ్- 122003, హర్యానా, ఇండియా, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్: 91-7291981124/25/26 శ్రీ ధరణీ కృష్ణ, మొబైల్ నెం.9948182222 నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చును, Email: telangana@c1india.com.
3. బిడ్డింగ్ పెంపుదల బిడ్ ఒక్కింటికి రూ.10,000/-గా నిర్ణయించబడినది.
4. పైన తెలిపిన ఆస్తుల తనిఖీ పైన తెలిపిన తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏర్పాటు చేయబడును. ఆస్తుల తనిఖీ కొరకు మొబైల్ నెం. 9391007467 / 8520082322 / 9490683758 పై సంప్రదించగలరు.
5. వివరమైన అమ్మకం నియమనిబంధనలు మరియు ఆస్తుల పూర్తి వివరాల కొరకు ఆమోదిత ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ "మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ https://bankeauctions.com ను చూడగలరు.

తేది: 08.04.2026 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రంగారెడ్డి — ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

੧ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ
पंजाब एण्ड सिंध बैंक (भारत सरकार का उपक्रम) — **Punjab & Sind Bank** (A Govt. of India Undertaking)
Where service is a way of life

ఇ-వేలం
(ఇ-వేలం ద్వారా మాత్రమే అమ్మకం)

SAMVerT, 1వ అంతస్తు, ఎన్‌బిసిసి బిల్డింగ్, బ్లాక్ 3, ఈస్ట్ కిద్వాయ్ నగర్, న్యూ ఢిల్లీ-110023 ఇ-మెయిల్: ho.samvertical@psb.bank.in

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన (అనుబంధం-IV-A)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన ఈ క్రింది స్థిరాస్తులు పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే 19-12-2022, 20-12-2022, 21-12-2022, 22-12-2022న లాంఛనప్రాయంగా స్వాధీనత చేపట్టబడినవి మరియు బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. అది వెబ్‌పోర్టల్ (https://baanknet.in) వద్ద ఏర్పాటు చేయబడిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగును.

రుణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు:	**రుణగ్రహీత:** మెసర్స్ పాటిల్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్. **గ్యారంటర్లు:** 1. శ్రీ మల్లికార్జున్ బస్వంత్‌రావు పాటిల్, 2. శ్రీ అభినవ్ మల్లికార్జున్ పాటిల్, 3. శ్రీమతి సంగీత మల్లికార్జున్ పాటిల్, 4. శ్రీ భీమ్‌రావ్ బస్వంత్‌రావ్ పాటిల్, 5. శైలేష్ శివరాజ్ దేశ్‌ముఖ్, 6. శ్రీ నాగ్‌నాథ్ హనుమంత్‌రావ్ జల్‌కోట్, 7. శ్రీ అభిషేక్ భీమ్‌రావ్ పాటిల్, 8. శ్రీమతి అరుణా భీమ్‌రావ్ పాటిల్, 9. శ్రీ కాశీనాథ్ మాధవ్‌రావు పాటిల్, 10. శ్రీ మాణిక్‌రావు పాటిల్, 11. శ్రీ విభ్రద ఎస్ ఎక్లేర్, 12. మెసర్స్ మల్లికార్జున్ కన్‌స్ట్రక్షన్స్ కం.లి., 13. మెసర్స్ బస్వంత్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, 14. మెసర్స్ పాటిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, 15. మెసర్స్ అభినవ్ ల్యాండ్‌మార్క్స్ ప్రైవేట్ లిమిటెడ్.
డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం:	27-7-2022 మరియు రూ. 90.47 కోట్లు + 1-7-2022 నుండి భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలు.
బకాయి మొత్తము	31-03-2026 నాటికి రూ.148.93 కోట్లు + భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలు.

ఆస్తుల వివరాలు	MRP (మొత్తం రూ. లక్షల్లో)	EMD సొమ్ము (మొత్తం రూ. లక్షల్లో)	బిడ్ పెంపుదల సొమ్ము (మొత్తం రూ. లక్షల్లో)
1. ప్లాట్ నెం. 4, 5, 6, 7 & 8, N-2, CIDCO ఔరంగాబాద్, మహారాష్ట్ర విస్తీర్ణం: 3915 చ.మీ. యజమాని: M/s బస్వంత్ బిల్డర్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్	4596.00	459.60	45.96
2. ప్లాట్ నెం. P-72/5, M.I.D.C. ఏరియా, చికల్తన, ఔరంగాబాద్ విస్తీర్ణం: 9494.79 చ.మీ. యజమాని: M/s మల్లికార్జున్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్	11264.00	1126.40	112.64
3. CTS నెం.18349 (6) (P) క్రమ సంఖ్య 189, MIDC ఏరియా సమీపాన, స్టేషన్ రోడ్, ఔరంగాబాద్, మహారాష్ట్ర, విస్తీర్ణం: 1344.63 చ.మీ. యజమాని: M/s బస్వంత్ బిల్డర్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్	1015.00	101.50	10.15
4. CTS నెం.18349 (6) (P) క్రమ సంఖ్య 189, MIDC ఏరియా సమీపాన, స్టేషన్ రోడ్, ఔరంగాబాద్, మహారాష్ట్ర, విస్తీర్ణం: 696.33 చ.మీ. యజమాని: శ్రీరాజేష్ బస్వంత్‌రావు దేశ్‌ముఖ్, శ్రీ రాజు మాధవ్‌రావ్‌జీ పదంపాలేకర్ (పాటిల్) మరియు శ్రీ శైలేష్ శివరాజ్ దేశ్‌ముఖ్	525.00	52.50	5.25
5. గట్ నెం. 567, 568, 569, 570, 572 & 573, లోనికండ్ తాలూకా, హవేలి పూణే, మహారాష్ట్ర. యజమాని: M/s పాటిల్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్	1187.00	118.70	11.87
6. సర్వే నెం. 61/3 ధయిరి తాలూకా, హవేలి జిల్లా, పూణే, మహారాష్ట్ర, విస్తీర్ణం: 23.05 ఎకరాలు యజమాని: M/s పాటిల్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్	2539.00	253.90	25.39
7. గట్ నెం. 37 లోని భూమి, ప్లాట్ నెం.1, పడెగాంవ్, ఔరంగాబాద్, మహారాష్ట్ర యజమాని: M/s బస్వంత్ బిల్డర్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్	1176.00	117.60	11.76
8. సర్వే నెం. 148, కొంపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, సబ్ జిల్లా మండలం, రంగారెడ్డి జిల్లా (తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, GHMC కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో బాలానగర్ మండలం, హస్మత్‌పేట్ గ్రామంలో) విస్తీర్ణం: 6266.15 చ.గ. (56395 చ.అ.) యజమాని: శ్రీ భీమ్‌రావ్ బస్వంత్‌రావు పాటిల్	2830.00	283.00	28.30

ఇ-వేలం తేది & సమయం:	ఆస్తి తనిఖీ తేది & సమయం:	బిడ్ దాఖలుకు చివరి తేది:
08-05-2026 మ॥ 12.00 గం. నుండి మ॥ 1.00 గం. వరకు	25-04-2026 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం. మధ్యన	07-05-2026 సా॥ 5.00 గం. వరకు

అధీకృత అధికారి: **Ms బెను, చీఫ్ మేనేజర్, మొబైల్: +91 9714201250.**
ధరావతు దాఖలు చేయాల్సిన ఖాతా వివరాలు: **A/c పేరు: NEFT ఇన్వార్డ్ STP పార్కింగ్, A/c నెం. 07445040070003, IFSC కోడ్ - PSIB0000744.**
శాఖ పేరు - **పంజాబ్ & సింద్ బ్యాంక్, SAMVerT, న్యూఢిల్లీ - 110023**
స్వాధీనత స్థితి - **లాంఛనప్రాయ స్వాధీనత** లాంఛనప్రాయ స్వాధీనత తేది: **19.12.2022, 20.12.2022, 21.12.2022, 22.12.2022**
SARFAESI సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ - 2002లోని రూలు 8(6) కింద రుణగ్రహీత & గ్యారంటర్లుకు 15 రోజుల చట్టబద్ధమైన విక్రయ ప్రకటనగా కూడా ఈ నోటీసు పరిగణించబడుతుంది.
వివరమైన విక్రయ నియమనిబంధనల కొరకు 1. https://baanknet.in 2. https://www.punjabandsind.bank.in లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు.

తేది: 10.04.2026, ప్రదేశం: పూణె — అధీకృత అధికారి, పంజాబ్ & సింద్ బ్యాంక్